నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
3 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# ఆర్అండ్బి మంత్రి జనార్ధన్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు నియోజకవర్గ గ్రామీణ రోడ్లకు మహర్దశ
రూ. 200 కోట్లతో రోడ్ల అభివృద్ధికి మంత్రికి వినతి
అతిథి గృహాలు నిర్మించాలని ప్రతిపాదనలు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. ఈ మేరకు రూ.200 కోట్లతో ఆర్అండ్బి రహదారుల విస్తరణ, బీటీ రోడ్ల మరమత్తులు, తారు రోడ్లు నిర్మాణం, జాతీయ రహదారుల నుంచి గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్బి మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. నియోజకవర్గంలో ఆరు మండలాల్లోని మండల కేంద్రాల నుంచి గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రహదారుల అభివృద్ధి, నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆర్అండ్బి శాఖ మంత్రికి ప్రతిపాదనలు అందజేశారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సరైన నిర్వహణ లేక రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. దీనికి ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని, తక్షణమే రోడ్ల నిర్మాణం, వైండింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. దీనికి స్పందించిన మంత్రి రోడ్లను పరిశీలించి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రతిపాదనలు ఇలా...**

నియోజకవర్గంలో 29 రోడ్లు రూ.200 కోట్లతో రోడ్ల నిర్మాణం, వెడల్పు చేపట్టాలని మంత్రిని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. వాటిలో ప్రధానంగా 316 జాతీయ రహదారి నుంచి మోటుపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం వైన్డింగ్ ,16(5) వ నెంబర్ జాతీయ రహదారి నుంచి నాగండ్ల కొలలపూడి వరకు బిటి రోడ్డు విస్తరణ, 16 వ నెంబర్ జాతీయ రహదారి నుంచి జాగర్లమూడి వరకు బీటీ రోడ్డు విస్తరణ, 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి కొణిదెన వరకు బీటీ రోడ్డు విస్తరణ, 16 వ నెంబర్ జాతీయ రహదారి నుంచి గంగవరం వరకు బీటీ రోడ్డు విస్తరణ,16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి నాగరాజుపల్లి వరకు రోడ్డు నిర్మాణం, గుంటూరు పర్చూరు రోడ్డు విస్తరణ బ్రిడ్జి నిర్మాణం, బాపట్ల పర్చూరు రోడ్డు విస్తరణ, ఇంకొల్లు నుంచి పంగులూరు వయా గంగవరం వరకు రోడ్డు ఆధునికరణ,ఇంకొల్లు నుంచి కడవ కుదురు రోడ్డు ఆధునికరణ విస్తరణ, వేటపాలెం నుంచి సంతరావూరు రోడ్డు ప్రత్యేక మరమ్మతులు, నాగండ్ల నుంచి అంబటివారి పాలెం వరకు ఆధునికరణ, పందిళ్ళపల్లి నుంచి కడవకుదురు రోడ్డు వయా మోటుపల్లి రోడ్డు ఆధునికరణ నూతన రోడ్డు నిర్మాణం, పర్చూరు ఇంకొల్లు రోడ్డు నుంచి సంతరావూరు వయా నాయుడువారిపాలెం మీదుగా జరుబులవారి పాలెం వరకు మిగతా 3లో



## తూర్పు సత్రం స్థలాన్ని అన్యాక్రాంతం కానివ్వం

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు**

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదల అవసరాల కోసం శ్రీ పేరం గరుడాచలం నాయుడు దానం చేసి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని అంగుళం కూడా అన్యక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలో ఉన్న శ్రీ పేరం గరుడాచలం నాయుడు భూములను అన్యకాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఐఓసీకి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లీజుకి ఇచ్చిన స్థలాన్ని తక్షణమే రద్దు చేయాలని పేదల కోసం అందజేసిన భూములను పేదల అవసరాల కోసం, కర్మకాండలు పెట్టుకోవడం కోసం వినియోగించాలే తప్ప ఎటువంటి లీజులకు ఇవ్వకుండా చూడాలన్నారు. తూర్పు సత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, శాసనసభ్యుడిగా తన వంతు కృషి అందిస్తానని చెప్పారు. తూర్పుసత్రం స్థలాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా పరిష్కారం చూపుతానని, తూర్పు సత్రం అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి కూడా నిధులు మంజూరు చేయాలని కమిషనర్ సత్యనారాయణని ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు కోరారు.



## వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి వేగవంత చర్యలు

**నిర్వాశితులకు న్యాయం జరిగేలా చూస్తాం**

**ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**

మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణ పనులు, ముంపు గ్రామాలు, వారికి కల్పిస్తున్న పునరావాస కాలనీలను సందర్శించారు. వీటి స్థితిగతులకు సంబంధించిన వివరాలను అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ముంపు గ్రామమైన కలనూతల ప్రజలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా వారికి అందుతున్న ప్రభుత్వ సేవలు, గ్రామంలో తాగునీటి సరఫరా, మౌలిక వసతులపై వారితో చర్చించారు. ఈ ప్రాజెక్టు వలన తాము నిర్వాసితుల మవుతున్నామని ప్రజలు చెప్పారు. తమకు మిగతా 3లో



## బాపట్ల జిల్లా కలెక్టర్‌గా జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్‌గా జె.వెంకటమురళిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.





## ప్రతి సమస్యలకు పరిష్కారం చూపుతాం

**ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసేందుకు అత్యధిక సంఖ్యలో నగర ప్రజలు వచ్చారు. ముందుగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తాను అని వచ్చిన వారికి దామచర్ల హామీ ఇచ్చారు. వచ్చిన అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కష్టపడి పనిచేసినందుకు అందరిని అభినందించారు.





## హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీహరి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్పీ ఆదేశానుసారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కనకాద్రి నగర్ సూర్యలంక రోడ్డు లలో వాహనదారులకు ప్రమాదాల పట్ల జాగ్రత్తల గురించి సలహాలు ఇవ్వడం జరిగింది. హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలలో మోటార్ సైకిల్ మీద ప్రయాణించే వ్యక్తులు ఎక్కువగా తలకు గాయాలు కావడం వల్ల చిన్నచిన్న గాయాలకు కూడా ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ చనిపోవడం జరుగుతుంది కావున ప్రతి మోటార్ సైకిల్ రైడరు తప్పనిసరిగా హెల్మెట్ ను వాడి ఎటువం టి ప్రమాదాలు జరగకుండా వాళ్ళ కుటుంబానికి రక్షణ గా ఉండాలని ఒక ప్రమాదం జరిగితే ఆ కుటుంబం పెద్ద కు ఏదైనా ఇబ్బంది జరిగితే ఆ కుటుంబం మొత్తానికే నష్టం జరుగుతుంది కాబట్టి దయచేసి మోటార్ సైకిల్ వాడే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ వాడవలసిందిగా రూరల్ సీఐ వై శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి పదో తేదీ వరకు డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి 2024-2025 విద్యా సంవత్సరానికి డిగ్రీ లో బిఎ బిఎస్సి బీకాం కోర్సులలో ప్రవేశానికి ఈ నెల రెండో తేదీ నుంచి 10వ తేదీ వరకు కౌన్సెలిం గ్ జరుగుతుందని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.సి. రవిచంద్ర మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా న్యాక్ లో ఏ ప్లస్ గ్రేడ్ వచ్చింది అన్నారు. బిఏ బీకాం బీఎస్సీ కోర్సులలో పలు గ్రూపులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ పదో తరగతి ఇంటర్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు మార్కుల జాబితా టి.సి, సి.సి, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల ను తీసుకుని కౌన్సిలింగ్ కు హాజరు కావాలని కోరారు. ఆ పత్రాలను తమ సిబ్బంది పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేయనివారు ఇప్పుడు కళాశాల చేరదలిచిన వారు తమ పదో తరగతి ఇంటర్ ధృవ పత్రాలను తీసుకుని కళాశాల పని దినాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

## రామచంద్రయ్యకు అభినందనలు తెలిపిన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ దేవాదాయ శాఖ మంత్రి తెదేపా సీనియర్ నాయకులు సి.రామచంద్రయ్యకు అభి నందనలు తెలియజేశారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. శాసనమండలి సభ్యులుగా నామినే షన్ దాఖలు చేసిన సి.రామచంద్రయ్యను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేసిన బాపట్ల శాసనస భ్యు లు వేగేశన నరేంద్ర వర్మ రాజు,చీరాల శాసనసభ్యులు కొండయ్య, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావు.మాజీ మంత్రి రామచంద్రయ్య లాంటి నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయకత్వంలో పనిచేసే అవకాశం రామ చంద్ర య్యకు రావడం గొప్ప వరం లాంటిదని పేర్కొన్నారు.

# ఢిల్లీలో బాపట్ల వాణి వినిపించిన ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఢిల్లీలో బాపట్ల వాణి వినిపించిన ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్.పార్లమెంట్ లో మొదటి ప్రసంగం చేసిన బాపట్ల ఎం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముందుగా రాష్ట్రపతి కి ధన్యవాదం తెలుపు తీర్మానం లో పాల్గొన్నారు. రాజ్యాంగ సభ ద్వారా అంబేద్కర్ లీడర్ షిప్ లో రాజ్యంగాన్ని రూపొందించు కొని, తద్వారా ప్రజాస్వామ్య స్పూర్తితో ముందు కెళ్లతున్నా మని అన్నారు. ఎన్ డి ఏ కూటమిలో, చంద్ర బాబు నాయుడు దార్శినికత లో బాపట్ల పార్లమె ంట్ సభ్యునిగా బాపట్ల ప్రజల తరుపున తనవాణి ని తెలియజేయడం గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలైన రష్యా - ఉక్రెయిన్ యుద్ధం, కోవిడ్ నష్టం, అమెరికా ఫెడరేల్ రిజర్వు రేట్ల పెంపు లాంటి వాటిని తట్టుకొని మన దేశ ఆర్థిక వ్యవస్థ నిలబడిందని కొనియాడారు.దేశంలో మారుమూల గ్రామానికి సైతం అందేలా ఎన్నో గొప్ప పథకాలు, కార్యక్రమాలు రూపొందించి, అమలు పరిచిన విధానం తెల్పుతూ, 2029 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ ను ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో నిలిపేందుకు ధృడమైన వ్యూహాత్మక ప్రణాళిక ను అమలుపరుస్తామన్నారు.అలాగే 2030 నాటికి సుస్థిరా భివృద్ధి లక్ష్యాల సాధన కు కట్టుబడి ఉన్నామని, అందులో భాగంగా గత 8 ఏళ్లలో సుమారు 24.2 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి పొందారని, అలాగే గ్రామీణ ప్రాంతంలో 77 శాతం ప్రజలకు కుళాయి ద్వారా నీటిని అందించామని వసుదైక కుటుంబ స్ఫూర్తి తో 2029 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేస్తామని అలాగే జాతీయ నైపుణ్య అభివృద్ధి మిషన్ ద్వారా గత 8 ఏళ్ల లో సుమారు 1.4 కోట్ల మంది నైపుణ్యతను పొందారని, తద్వారా మానవ మూలధ నాన్ని సమర్థవంతంగా ఉపయోగిం చు కొనుటకు వీలుకల్గుతుందని, అలాగే ఆంధ్రప్రదేశ్ లో చంద్ర బాబు నాయుడు దార్శినికతతో స్కిల్ సెన్సెస్-2024 ను ప్రారంభించి యువత మహిళలో నవకల్పనలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, ఫిన్ టెక్, డీప్ డేటా ఎనలిటిక్స్ వంటి అనేక అంశాలలో విప్లవాత్మక మార్పుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.తన ప్రసంగం లో దివంగత వాజపేయ్ పద్యం చదివి వినిపించగా, సహచర సభ్యులు గట్టిగా బల్లలు చరిచి వారి ప్రసంగానికి అభినందనలు తెలిపారు.

# నరసాయపాలెం పీ హెచ్ సీ లో ఆశా డే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రతి మంగళవారం నిర్వహించే ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నరసాయపాలెం సందర్శించారు. ఆశాలను ఏఎన్ఎం సూపర్వైజర్స్ ను ప్రతి ఇంటిని సందర్శించి బాలింతలకు గర్భవతులకు అతిసార వ్యాధి గురించి విస్తృతంగా ప్రచారం జరపాలని గ్రామాలలోని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అతిసార వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తక్షణమే పాటించవలసిన చర్యలు వివరంగా వివరించాలని ప్రజలలో పూర్తి అవగాహన తీసుకురావాలని ప్రజలను చైతన్య పరచాలని ఓ ఆర్ ఎస్ నీ తయారు చేసే విధానము ప్రతి ఇంటిలో నేర్పించాలని ఆదేశించారు. అదే విధంగా గర్భవతులను గృహ సందర్శన చేసి ఎవరు రక్తహీ నతతో ఉన్నారో వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగే విధంగా ప్రోత్స హించాలని ఆశలు ఏఎన్ఎం లు దగ్గరుండి తల్లి బిడ్డ క్షేమ ంగా ఇంటికి వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత మన అం దరి మీద ఉందని అన్నారు.కాలానుగుణ ఆఆంగా వచ్చే వ్యాధులు గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసు కోవాలని పరిస రాల పరిశుభ్రత గురించి మురుగు కాలువల్లో ఇంకుడు గుంతల్లో కొబ్బరి చిప్పల్లో మట్టి కుండలో రోలులో టైర్లలో ఎక్కడ వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవా ల్సిం దిగా కోరారు. అర్హులైన దంపతులను ముం దుగానే గుర్తిం చి వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వవల సిందిగా తెలియపరిచారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎల్. పవన్ చైత న్య, డాక్టర్ ఐ. వెంకటేష్, పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి



నగరం, మేజర్‌న్యూస్: వర్షాకాలం కార ణంగా కొత్తనీరు చేరటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఫలితంగా వాంతులు, విరేచనాలు ప్రభలే అవ కాశం ఉందని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని ధూళిపూడి పీహెచ్‌సీ వైద్యాధి కారి ఎస్‌కె నజీలాపర్వీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలో డెంగీ మాసోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విచారపు పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యాధికారి నజీలాపర్వీన్ మాట్లాడుతూ దోమలు ప్రభలకుండా ఉండేందుకు ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండ కుండా చూడాలన్నారు. 0-5 సంవత్స రాల పిల్లల్లో డయేరియా ప్రభలే అవకాశం ఉన్నందున పోషకాలుగల ఆహారాన్ని పెట్టాలన్నారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో సిహెచ్ఓ ఎస్. బాబురావు, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణమూర్తి, ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్క ర్లు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు భీమేష్, శివకుమార్, శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 మెయిన్స్ వాయిదా వేయాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జూలై 28వ తేదీ నుండి జరగనున్న గ్రూప్-2 మెయిన్ పరీక్షలను వాయిదా వేయా లని మంగళవారం న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. నూతన సిలబస్, కొత్త మోడల్ లో జరగనున్న ఈ పరీక్షలకు అభ్యర్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం అవ్వడానికి కొంత గడువు ఇవ్వాలని వారు కోరారు. కొత్త సిలబస్ ప్రకారం పుస్తకాలు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ విధానాలు మారినందువల్ల కరెంట్ అఫైర్స్ లో కూడా అనేక మార్పులు జరుగుతున్నందున పరీ క్షలను కనీసం 3 నెలల పాటు వాయిదా వేయాలని వారు కోరారు. గ్రూప్ 2 మెయిన్స్ కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఇటీవల వరకు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమై, ఈ పరీక్షలకు తయారు కాలేదని వారు పేర్కొన్నారు. కంప్యూ టర్ ప్రొఫిషియన్సీ పరీక్షను అలాగే గ్రూప్ 1 ఇంటర్వ్యూను కూడా రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నూతన పరీక్ష విధానంను గ్రామీణ ప్రాంత అభ్యర్థులు అందుకోవడం కష్టమవుతుందని వివరించారు. మంగళవారం టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో పలువురు గ్రూప్ 2 అభ్యర్థులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు శంకర్, గోపి,అమీన్, రామకృష్ణ,జోబాబు, వెంకట రెడ్డి,పవన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం చేయాలి: పి.మనోజ్ కుమార్

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి
- నీట్ పరీక్షను మరలా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నీట్,నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జూలై 4వ తేదీన దేశంలో ఎల్ కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చింది.భట్టిప్రోలలోని గాయత్రి అకాడమీ లో బంద్ కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపా ధ్యక్షులు పి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవ త్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు.ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్ టి ఎ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఏటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎన్ టి ఎ. నో ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని చెప్పారు,కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని,నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యం అని అన్నారు.పరీక్షల నిర్వహణ పట్ల బాధ్యత రహస్యంగా ఉన్న నీట్,నెట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టి ఎ)రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాల ల మూసివేత ఆపాలని వారు డిమాండ్ చేస్తూ, జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించడానికి ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడు తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా జులై 4వ తేదీన లెఫ్ట్ మరియు ఇతర విద్యార్థి సంఘాలను,ప్రజా సంఘాలను కలుపుకొని ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ఎల్కేజీ టు పీజీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యం లో భట్టిప్రోలు మండలం లోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసం స్థలు,విద్యార్థులు బంద్ కు సహకరించి జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయ కులు మొహిద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన న్యాయ చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి కె. శ్యాం బాబు తెలిపారు. మంగళ వారం ఒంగోలులోని జిల్లా జైలులో సిబ్బంది, ఖైదీలకు న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, ఒంగోలు కె. శ్యాం బాబు హాజరైయ్యారు. కొత్తగా ప్రవేశపెట్టిన మూడు భారతీయ నూతన న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్షి అభియాన్ గురించి జైలు సూపరింటెండెంట్ పోచా వరుణా రెడ్డి మాట్లాడుతూ అందరికీ సత్వర న్యాయం అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం వారు ఈ నూతన చట్టాలను ప్రవేశపెట్టారు అని తెలిపారు. తదుపరి నూతన చట్టాల అమలులో జైలు సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్త చేసి చట్టాల విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జైలర్లు ఎం. రమేష్, ఎం. శ్రీనివాసరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా నూతన కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా సాధారణ బదిలీలలో భాగంగా కర్నూలు జిల్లా కలెక్టర్ నియమితులైన సందర్భంగా అదనపు కలెక్టర్ చామకూరి శ్రీధర్ ను ఇంచార్జ్ కలెక్టర్ గా కొనసాగుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్గా బదిలీ అవడంతో బాపట్ల జిల్లాకు ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె వెంకట మురళి ను జిల్లా కలెక్టర్ గా నియమించారు.

## కమిషనర్‌ను కలసిన మానవ హక్కుల సంఘం ప్రతినిధులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానస్థితిలో ఉందని, డ్రైనేజీ వ్యవస్థ బాగు పడేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్ ఎల్.చంద్రశేఖర్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గం మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం అధ్యక్షులు గౌడిపేరు కిషోర్ కుమార్, పొదిలి మండలం మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి రానున్న రోజుల్లో పొదిలి డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారిస్తామని తెలిపారు.

## ఆర్‌అండ్‌బి మంత్రి జనార్ధన్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యే ఏలూరి

మొదటి పేజీ తరువాయి

రోడ్డు ఆధునికరణ అలాగే దుద్దుకూరు నుంచి ఈదుముడి వరకు రోడ్డు నిర్మాణం, వీటితో పాటు పలు రోడ్ల ఆధునీకరణ, ప్యాచ్ వర్క్ చేపట్టాలని మంత్రిని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

**నూతన అతిథి గృహాలు నిర్మించాలి**

నియోజకవర్గంలో మార్టూరు, ఇంకొల్లు, చిన్నగంజాం మండల కేంద్రాలలో నూతన ఆర్‌అండ్‌బి అతిథి గృహాలు నిర్మించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. అలాగే పర్చూరు నియోజకవర్గ కేంద్రంలోని పాత ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పర్యటనల నేపథ్యంలో విశ్రాంతి తీసుకొనుటకు, పాలనా పరమైన అంశాలు, అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకు అనువైన భవనాలు లేనం దున అతిథి గృహాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. నూతన అతిథి గృహాలను, మరమ్మతులకు త్వరితగతిన ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# 'మీకోసం' అర్జీపై స్పందించిన తహశీల్దార్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాదర్తి రెవెన్యూ గ్రామ పరిధిలో మోటుమాల గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. స్పందన హాల్ నుండి మండల తహసిల్దార్ హేమంత్ కుమార్‌కు జిల్లా అధికారులు ఫోన్ ద్వారా సమాచారం అందించారని తహసిల్దార్ తెలిపారు. దానిపై స్పందించిన తహసిల్దార్ హేమంత్ కుమార్ రెవిన్యూ సిబ్బందితో భూ ఆక్రమణ స్థలాన్ని వెంటనే పరిశీలించి నివేదిక తయారు చేయాలని గ్రామ రెవిన్యూ అధికారిని ఆదేశించారు. దానికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. పాదర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 632 లోని 22 ఎకరాల 90 సెంట్లు విస్తీర్ణం లో సుమారు 16 ఎకరాలు ఆక్రమణకు పాల్పడి ఆ స్థలంలో ఆక్రమణ దారుడు రొయ్యల చెరువును సాగు చేస్తున్నారు. రీ సర్వేలో కూడా ఎల్పీ నెంబర్ 1506గా నమోదయింది. తాసిల్దార్ ఈ భూమి ఆక్రమణలో ఉన్నదని గుర్తించారు. దీనిపై గ్రామ రెవెన్యూ అధికారి ఎం. ప్రకాష్‌ను రేపు సాయంత్రం లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ భూమి పక్క న ఏడు ఎకరాలు భూమి ఖాళీగా ఉన్నదని, గ్రామస్తులు క్రీడా మైదానంగా వాడుకుంటున్నారని లేకపోతే అది కూడా ఆక్రమణకు గురయ్యేదని గ్రామస్తులు తెలిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమంత్



కుమార్ తో పాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం, వీఆర్వోలు ప్రకాష్, బోస్ మండల సర్వేయర్ సుధీర్ బాబు, సచివాలయ సర్వే జిలాని ఏఎస్ఓ కోటేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గద్దె జడ్సన్ మృతి





మద్దిపాడు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యు లు గద్దె జడ్సన్ భౌతిక కాయానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జ్వాలా అంజయ్య నివాళులర్పించారు. మండల పరిధిలోని ఇనమన మెల్లూరు గ్రామానికి చెందిన గద్దె జడ్సన్ సోమవారం రాత్రి టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు ఆయన స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి సి.పి.ఎం జెండా కప్పి నివాళులర్పించారు. జడ్సన్ మద్దిపాడు మండలం కె.వి.పి.ఎస్ మాజీ కార్యదర్శిగా పనిచేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యుడుగా కొనసాగు తున్నాడు. అదే విధంగా గతంలో అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ఇనమ నమెల్లూరు గ్రామంలో అన్యాక్రాంతమైన భూములను పేదలకు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించాడు. నివాళులర్పించిన వారిలో సి.పి.ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె మాబు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు, బీ.రఘురాం, పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, నాయ కులు వెంకటేశ్వర్లు, వి. మోజెస్, ఏ. రాఘవులు, టి. రామా రావు, జే. సంజీవరావు, కే. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 117 రద్దు చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మండలంలోని పలుకూరు, మహాదేవపురం, కందుకూరు కాంప్లెక్స్ లోని పాఠశాలల్లో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే మోహన్ రావు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేసి ప్రాథమిక పాఠశాల వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు మాట్లాడుతూ పాఠశాలల్లో యాప్స్ బోధనకు ఆటంకంగా మారుతున్నందున యాప్స్ భారం తగ్గించాలని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ పి ఆర్ సి, డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలని నూతన పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు ఎం రమణయ్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సర్వీస్ రెగ్యులేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగులపాటి శ్రీనివాసులు, పి సూర్యనారాయణ,బొజ్జా రమణయ్య ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, గాలంకి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్ : బాపట్ల మండలం రామచంద్రాపురం గ్రామం కుర్రు కిరణ్( 33), కుర్రోజాలయ్య ఇద్దరూ సముద్రంలోనికి వేటకు వెళ్ళినట్లు సముద్రం నందు అలల ఉధృతం రావడంతో బోటు బోల్తా పడి అందులో ఉన్న వలకు చుట్టుకొని నీటిలో పడి మునిగి కిరణ్ చనిపోయినట్లు తండ్రి కుర్రు అగ్గులు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.

**అక్రమ ఇసుక రవాణాపై సబ్ ఉక్కు పాదం**

బాపట్ల మండలం పిన్నిబోయిన వారి పాలెం గ్రామస్తుడు పిన్నిబోయిన సుధీర్ ( 30) హైదర్ పేట కాలవ గట్టుని తవ్వు కుంటూ ఇసుక ట్రాక్టర్ తో అక్రమ ంగా తరలిస్తుండగా ప్రొబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐ వి. వెంకటేశ్వ రరావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**పంచాయితీలో జరగని న్యాయం పోలీస్ స్టేషన్లో జరుగుతుంది**

బాపట్ల మండలం గుడిపూడి గ్రామం నివాసముండే గరికపాటి శివకుమారిని (65)పక్క వీధిలో ఉండే వరికూటి సీతా రామయ్య అసభ్యంగా సైగలు చేస్తూ వేధిస్తున్నాడని పెద్దల సమక్షాన పంచాయితీలో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు న్యాయం కోసం ఫిర్యాదు చేసింది.

# వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి వేగవంత చర్యలు







మొదటి పేజీ తరువాయి

సహేతుకమైన పరిహారం అందిస్తే ఈ గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నిర్వాసితులను గుర్తించడానికి కటాఫ్ తేదీని పెంచాలనీ వారు కోరారు. తద్వారా తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. కాగా, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని అన్ని సమస్యలను పరిష్కరించి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. అప్పటి వరకు ఇక్కడ ఉంటున్న ప్రజలకు ప్రభుత్వపరంగా అవసరమైన సేవలు అందేలా చూస్తామని తెలిపారు. నిర్వాసితులకు వేములకోటలో కేటాయించిన పునరావాస-పునర్నిర్మాణ కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ప్రాజెక్టు నుంచి నీటిని పంపిణీ చేసేందుకు నిర్మిస్తున్న ఇంటేక్ వెల్ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు నీటిని పంపిణీ చేసేలా ఇక్కడ జరుగుతున్న పనులను అధికారులు ఆమెకు వివరించారు. వేములకోటతో పాటు ఇడుపూరు-1, ఇడుపూరు -2, దేవరాజు గట్టు గ్రామాలలో నిర్మిస్తున్న పునరావాస-పునర్నిర్మాణ కాలనీలను కూడా కలెక్టర్ సందర్శించి బాధిత ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన వసతులు కల్పించి త్వరగా పరిహారం అందేలా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు.

**కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే కందుల**

వెలుగొండ ప్రాజెక్టు సంబంధిత పనులు, ముంపు గ్రామాలు, పునరావాస - పునర్నిర్మాణ కాలనీలను సందర్శించేందుకు వచ్చిన కలెక్టర్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి ప్రాజెక్టు త్వరగా పూర్తయి ప్రజలకు దాని ఫలాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దిశగా అవసరమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తానని కలెక్టర్ చెప్పినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్‌ను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధులమైన తాము ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సరఫరా చేస్తున్న మంచి నీటిట్యాంకుల సంఖ్యను కూడా పెంచాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, సూపరింటెండెంట్ ఇంజనీర్లు అబూత్ అలీమ్ (ప్రాజెక్ట్స్), మర్దన్ అలీ (ఆర్.డబ్ల్యు.ఎస్), భూసేకరణ స్పెషల్ కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి. నాగజ్యోతి ( కంభం), సత్యనారాయణ (మార్కాపురం), డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సాయి కుమార్, ఆయా మండలాల ఎం.డి.ఓలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.

# నేషనల్ డాక్టర్స్ డే వేదికపై విస్తుపోయే నిజాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అభివృద్ధిలో భాగస్వా ములకు అన్నివేళలా అండగా ఉంటానని తెలియ జేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ. బాపట్ల పట్టణం చీలు రోడ్డు హొటల్ గౌతమ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు నేషనల్ డాక్టర్స్ డే నిర్వహించారు ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ ఎస్ హాక్, సెక్రటరీ డాక్టర్ మధు సాల్మన్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి.ఎస్.పి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ హక్, సెక్రటరీ డాక్టర్ మధు మాట్లాడుతూ బాపట్లలోని వైద్యులు దంత వైద్యులు ఫిజియోథెరపీ రక్త పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్ యజమానులు ఒకే వేదిక పై కలిసికట్టుగా ఉండాలని తీర్మానిస్తున్నామని ప్రకటించారు. బాపట్లలో ఇకమీదట అసోసియేషన్ సభ్యులందరూ ప్రతినెల కలవాలనే తీర్మానించారు. సీనియర్ డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ బాపట్ల పౌర్య సమైక్య అనే సంస్థ ను స్థాపించి బాపట్ల లోని స్మశాన వీటికాలకు ఒక అంతిమ యాత్ర వాహనాన్ని మరియు డెడ్ బాడీ ఫ్రీజర్ యాత్రలను ఉచితంగా అందిస్తాము అని తెలిపారు మిగతా డాక్టర్లు మాట్లాడుతూ బాపట్లలో డాక్టర్లకు రక్షణ కరువైందని గత సంవత్సర కాలంగా కొంతమంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి డాక్టర్లను మెడికల్ డిపార్ట్మెంట్లోని యాజమాన్యులను బెదిరిస్తూ వారి డాక్యుమెంట్లను అనధికారికంగా అడుగుతూ ఇవ్వని పక్షంలో సోషల్ మీడియా వాట్సప్ లో సంస్థ యొక్క గుర్తింపును దెబ్బ తీసే విధంగా పోస్టు పెడతామని బెదిరిస్తూ లక్షలకు లక్షలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గత నెల 25వ తారీఖున ఎస్పీని సంప్రదించి అసోసియేషన్ వారు ఫిర్యాదు చేసారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి తక్షణమే దీనిమీద విచారణ చేపట్టాలని బాపట్ల డి ఎ స్పీ కి, బాపట్ల పట్టణ సి ఐ కి తెలియజేసారు దిని పై విచారణ చేపట్టిన పోలీస్ లు పలు సెక్షన్ ల మీద కేసు నమోదు చేసారు పోలీస్ లు కేసు ను వివరిస్తూ విస్తుపోయా నిజాలు వెల్లడించారు బాపట్లలో ఈ రకమైన ముఠా బాపట్ల లో సంవత్సర కాలంగా రిపోర్టర్ ముసుకు లో ఉన్న కొంత మంది వ్యక్తి ల సాకారం తో ప్రభుత్వ సంస్థ లు, ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్, వ్యాపారస్తూలు ల్యాబ్ లు మరియు స్కానింగ్ సెంటర్స్ యాజమాన్యం లను బెదిరిస్తూ లక్షలు అనాదికారంగా అడుగుతా ఇవ్వని పక్షంలో సోషల్ మీడియా మరియు వాట్సాప్ గ్రూపులో వారి సంస్థ యొక్క గుర్తింపు ను దెబ్బ తిసే విదంగా పోస్టు పెడతామని తెలిపారు ఈ క్రమంలో సంబంధిత బాధితులు వెళ్లి పిర్యాదు చేసుకోగ జిల్లా అధికారులు కూడా భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు అని తెలి పారు. దిని మీద ఇంకా లోతుగా విచారణ చేపడు తున్నము అన్నారు. అనంతరం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ బాపట్లలోని వైద్యులకు ప్రైవేటు ఆసుపత్రులకు పరీక్షా కేంద్రాలకు స్కానింగ్ సెంటర్లకు అన్నివేళలా నూరు శాతం అండగా ఉంటానని ఈ కేటుగాళ్లు చేస్తున్న అసాంఘిక కార్యక్రమాలు నా దృష్టికి వచ్చాయని ఎవరినీ ఉపేక్షించబోనని బాపట్ల అభివృద్ధిలో భాగంగా వైద్య సేవలో నూతన ఆసుపత్రులు, స్పెషలిస్ట్ డాక్టర్లతో కార్పొరేట్ ఆసుపత్రులు, రక్త పరీక్షా కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు, రావాలని. అభివృద్ధి చేయంగా వైద్యుల సూచనలు సలహాలు తీసుకుంటామని త్వరలో 25 మందితో ఏర్పడే అభివృద్ధి కమిటీలో డాక్టర్లను కూడా చేర్చుకొని గొప్పగా అభివృద్ధి చేస్తామని చెప్పారు బాపట్ల ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ వారు ధైర్యంగా ఉండాలని వారికి చట్టపరమైన రక్షణ ఎల్లవేళలా ఉంటుందని డాక్టర్లు కూడా వారికి సంబంధించిన అన్ని రిజిస్ట్రేషన్ అనుమతులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి తప్పకుండా పొంది ఉండాలని సూచించారు. బాపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి అనువైన స్థలాన్ని అందిస్తాను అని అన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ డాక్టర్లను అభినందిస్తూ ఐక్యమత్యమే మహాబలం అని గుర్తు చేస్తూ వైద్యుల విశిష్టతను తెలిపారు. డాక్టర్లు కూడా ఎక్కువ టెస్టు పరీక్షల మీద కాకుండా ఫిజికల్ ఎగ్జామినేషన్ పేషెంట్ కౌన్సిలింగ్ రోగి సమ్మతి పత్రాలు వీడియో రికార్డింగ్స్ హాస్పిటల్ లో సీసీటీవీలో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ మెండాల వెంకటేశ్వర్లు, డాక్టర్ అవంతి, డాక్టర్ చల్ల రామ్మోహన్ రావు, డాక్టర్ శశి, డాక్టర్ సిద్ధార్థ, ఫిజియోథెరపీ డాక్టర్ మధు, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ యజ్ఞశ్రీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.






## పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రాంతంలోని పలు ప్రాంతాలలో పర్యటించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను వివరిస్తూ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతంలో మంచినీటి సమస్య తీరే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మార్కాపురం పట్టణంలో జూనియర్ ఇంటర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, గత 15 సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీలను ఎట్టిగా వదిలేసారని, వెంటనే ఇందిరమ్మ కాలనీలలో మౌలిక వస్తువులను ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కోరారు. రాజకీయాలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి. జిల్లాలో అనేక కలెక్టర్లు మారుతున్న ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాలు మాత్రం యధా రాజా తథా ప్రజా అనే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ కాలనీలో మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు. అలాగే గత కొన్ని రోజులుగా ఇసుక లేక ఇల్లు నిర్మించుకునే యజమానులు అనేక ఇక్కట్లు పడుతున్నారని, త్వరితగతిన ఇసుకను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, జీవీ రెడ్డి, బొంతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ వెంకటేశ్వరరావుపై వేటు

- శంకరాపురం శివారు ప్రాంతంలో యూనిఫాంలో మద్యం సేవిస్తున్న వీడియో వైరల్
- విచారణ అనంతరం ఏఎస్ఐను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ రాహిత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏఎస్ఐ వెంకటేశ్వరరావుపై వేటు పడింది. ఉద్యోగం నుండి సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ముండ్లమూరు పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వరరావుకు సంబంధించిన ఓ వీడియో వైరల్‌గా మారింది. శంకరాపురం గ్రామంలో ఉద్యోగ విధులు నిమిత్తం అక్కడి వెళ్లిన ఏఎస్ఐ యూనిఫాంలోనే గ్రామ శివారు ప్రాంతంలో స్థానిక వ్యక్తులతో కలిసి మద్యం సేవిస్తూ వీలలు వేస్తూ హంగామా సృష్టించారు.

వివరాల్లోకి వెళితే.. సార్వత్రిక ఎన్నికలు, కౌంటింగ్ అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా ముండ్లమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శంకరాపురం గ్రామంలో పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశారు. 20.12.2023 నుండి ఏఎస్ఐ -1775 ఏ. వెంకటేశ్వరరావు ముండ్లమూరు పిఎస్ పరిధిలో డ్యూటీలు నిర్వర్తిస్తున్నాడు. సామజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నట్లుగా ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో ఎటువంటి హత్యాయత్నం ప్రయత్నాలు లేదా రెండు వర్గాల మధ్య పరస్పర దాడులు కానీ జరగలేదు. దీనికి సంబంధించి బాపట్ల జిల్లా, అద్దంకి పరిధిలో తిమ్మయాపాలెం గ్రామా పొలాలలో జరిగిన ఘటనపై అద్దంకి పిఎస్ క్రైమ్ నెంబర్ 212/2024 యుఎస్ 307,324,147,148, 149 ఐపిసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంకరాపురం గ్రామంలో ఉన్న గ్రూపుల మధ్య గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఉన్నందున్న పికెట్‌ను కొనసాగించటం జరిగింది. ఈ క్రమంలో తేదీ 26.6.2024న ఏ. వెంకటేశ్వరరావు ఏఎస్ఐ-1775 ఉదయం షిఫ్ట్‌లో ఉండి సాయంత్రం నాలుగు గంటల సమయంలో తనకు తెలిసిన వ్యక్తులతో కలిసి శంకరాపురం గ్రామం బయటకు వెళ్లి యూనిఫాంలో మద్యం సేవించి ఈలలు వేస్తూ పాటలు పాడుతూ క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించారు. సదరు విషయం తేదీ 29.06.2024న ప్రకాశం జిల్లా ఎస్పీ దృష్టికి రావడంతో ఏఎస్ఐను వేకెన్సీ రిజర్వ్(వీఆర్)కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా ఎస్‌డిపివో దర్శి ఆధ్వర్యంలో ఎంక్వయిరీ కండక్ట్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపగా గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ రాహిత్యం, అవినీతి ఆరోపణలు వస్తే పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిజనిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ హెచ్చరించారు.

# కరాటేలో గోల్డ్ మెడల్, బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయి చైతన్య డిగ్రీ కాలేజి నందు బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హేమలత కరాటేలో 29వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ కర్నాటక రాష్ట్రంలో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్షిప్ 19 ఇయర్స్ విభాగంలో ఫైట్ స్పారింగ్‌లో గోల్డ్ మెడల్, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో పాస్ అయి బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలతకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం గిద్దలూరు విక్టరీ షోటోకాన్ కరాటే కోచ్ మాస్టర్ భూతరాజు శ్రీనివా సులును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటిని కలిసిన రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను విద్యార్థి జేఏసీ అధ్యక్షులు రాయపాటి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించాలని పారిశ్రామిక రంగంగా పరి శ్రమలు తీసుకువచ్చి ప్రకాశం జిల్లా విద్యార్థి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో విద్యార్థి జేఏసీ జిల్లా అధ్య క్షులు కరుణాకర్ కార్తీక్, కృష్ణ, సాయి, తేజ పాల్గొన్నారు.

## లైన్‌మన్ కుటుంబానికి రూ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాచర్ల మండలంలోని అనుములవీడు గ్రామ వార్డ్ సచివాలయంలో పనిచేస్తూ చనిపోయిన సురేష్ నాయక్ (జూనియర్ లైన్మెన్) కుటుంబానికి రూ10 లక్షలు ఎక్స్గ్రేషియా, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వా లని గిరిజన సమాఖ్య ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అనుములవీడు గ్రామ వార్డు సచివాలయంలో జూనియర్ లైన్మెన్‌గా పని చేస్తూ ప్రమాదవశాత్తు జూన్ 19వ తేదీన విద్యుత్ షాక్‌కు గురై హాస్పటిల్‌లో చికిత్స పొందుతూ జులై 1వ తేదీన హాస్పటల్లో చికిత్స పొందుతూ సురేష్ నాయక్ చనిపోయాడు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నివాలన్నారు. రూ 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఒకరికి ఉపాధి చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోనేటి వీధిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ప్రచారంలో భాగంగా ప్రతి అవతాతలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో పంచాయతీ సిబ్బంది అందరూ పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబా కంభం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

అద్దంకి, మేజర్‌న్యూస్: జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశానుసారం "ఏక్ పెడ్ మా కె నామ్" (తల్లి పేరు మీద ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అద్దంకి పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాలేషాబాబు విరాట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం బాలుర పాఠశాల ఆవరణలో మరియు తహశీల్దారు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ నెల 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జులై 1 నుండి 15 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బాపట్ల జిల్లా ఇంచార్జ్ పులి వెంకట కృష్ణారెడ్డి, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ మండవ రామకృష్ణ తో పాటు రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## చదువుకు పేదరికం అడ్డంకం కాదు

**- నోటు పుస్తకాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు తోకల వెంకటేశ్వర్లు**

కందుకూరు, మేజర్‌న్యూస్: చదువుకోవాలనుకునే వారికి అండగా నిలిచి వారికి మనోధైర్యాన్ని కల్పించడం గొప్పవిషయమని అంతేకాక చదువుకు పేదరికం అడ్డంకం కాదని ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మమ్మ అన్నారు.కందుకూరు జనార్ధన్ కాలనీలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మోపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తోకల వెంకటేశ్వర్లు పదివేల రూపాయలవిలువైన నోట్ పుస్తకాలు, పలకలు,పెన్నులు, ప్యాడ్లు, పెన్సిల్లు విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అలా ఎదిగినప్పుడే దాతలు చేసిన సేవకు ఫలితం ఉంటుందని అన్నారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయిని జి రామలక్ష్మమ్మ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డం కాదని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని పథకాలను అందిస్తుందని ఆమె అన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి స్కూలుకు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేసిన తోకల వెంకటేశ్వర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో సి అర్ పి ప్రతిభ, ఉపాధ్యాయులు పి శాంత కుమారి, బి పద్మజ,జి రాధిక,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం





కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్తగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, రాజధాని అమరావతి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా, రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వెంకన్నను దర్శించుకోవడానికి, అమరావతి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. దాదాపు 30 మంది రైతులు చేపట్టిన పాదయాత్ర, మంగళవారం ఉలవపాడుకు చేరుకోగా రాజధాని ప్రాంతంలోని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపి రెండు కిలోమీటర్ల దూరం వారితో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల టిడిపి ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘనస్వాగతం పలికారు. ఉలవపాడులోని టిడిపి కార్యాలయంలో కొద్దిసేపు రైతులు సేదతీరారు. తర్వాత కే.రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద, స్థానికులు రైతులను కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, ఉలవపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు దాసరి వెంకటరావు, రాచగర్ల శివ కుమార్, షేక్ ఖాదర్ భాష, అమ్మనబ్రోలు శ్రీను, చెరుకూరి వంశీకృష్ణ, మద్దెల రామారావు, బొడ్డు బాలకృష్ణ, వెంకటరమణ, వెర్రి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఆర్‌లో డిగ్రీ కోర్సుల ఆన్ లైన్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్: 2024-25 విద్యా సంవత్సరానికి బీ.ఏ, బీ.యస్సీ, బీ.కాం. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి, ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వారి నోటిఫికేషన్ ప్రకారం ఆన్ లైన్ అడ్మిషన్ ప్రక్రియ 02-07-2024 నుండి మొదలైందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసుకొనేందుకు గడువును జూలై 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్ణయించారు. 5 వ తేదీన కళాశాలలో ధ్రువ పత్రాల పరిశీలన, 11 నుండి 15 వరకు కోర్సుల ఆప్షన్ల ఎంపిక మరియు 19 వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ రుసుమును ఓ.సీ. విద్యార్థులకు 400, బీ.సీ. లకు 300, ఎస్సీ, ఎస్టీ లకు 200 రూపాయలుగా నిర్ణయించారు. విద్యార్థుల కోసం కళాశాలలో ఆన్ లైన్ అడ్మిషన్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయబడినదని కళాశాల ప్రిన్సిపాల్, డా.యం. రవి కుమార్ తెలియజేశారు. కావున, కందుకూరు పట్టణ మరియు పరిసర ప్రాంత విద్యార్థులు ఈ యొక్క సదవకాశమును వినియోగించు కొనగలరని విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియట్ మార్క్స్ లిస్టు, టీ.సీ., టెన్త్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్, విద్యార్థి మరియు తల్లితండ్రుల ఆధార్ కార్డులు, రెండు పాస్ పోర్ట్ ఫోటోలు తెచ్చుకోవాలని తెలిపారు. అడ్మిషన్ల కొరకు అదనపు సమాచార నిమిత్తం సెల్. 8686368689, 9490300526, 9440221228 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## తాగునీటి ట్యాంకర్ల ఏర్పాటులో గందరగోళాన్ని నివారించండి

**- కలెక్టర్‌ను కోరిన సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్**



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: గ్రామంలో గత కొన్ని సంవత్సరముల నుండి అనేక వ్యయ ప్రయాసలకోర్చి గ్రామంలో ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తూ ఆర్థికంగా చితికిపోయినప్పటికీ అప్పులు చేసి త్రాగునీటిని సరఫరా చేస్తున్నానని, 16 నెలల నుండి త్రాగునీటి ట్యాంకర్ల బిల్లులు సుమారు కోటి రూపాయల వరకు ప్రభుత్వము నుండి బిల్లులు రావల్సివుందని వాటిని ఇప్పించాలని కోరుతూ మంగళవారం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ కలెక్టర్‌తో మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, పంచాయతీ తీర్మానం లేకుండా త్రాగునీటి ట్యాంకర్లను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కక్షపూరితంగా ఏర్పాటు చేయడం అన్యాయమని కలెక్టర్‌ను కోరారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా ఈ విధంగా చేస్తున్నారని, జిల్లాలో ఈ విధంగా ఎక్కడా లేదని దళిత సర్పంచ్ అయినందు వలనే ఈ విధంగా మా గ్రామంలో చేస్తున్నారని కలెక్టర్‌కు తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్యాంకర్లు ఏర్పాటు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయాలని, అలాంటి వాటినీ పరిగణలోకి తీసుకోకుండా చూడాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ముంపు గ్రామమైనందున ప్రభుత్వ అన్ని శాఖల నుండి పనులు జరగడంలేదని ప్రజల దైనందిన జీవితం ఆగిన గోచరమైనదని అందువలన తమకు త్వరితగతిన ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరిని గెజిట్ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని, అర్హత ఉండి జాబితాలో లేని కుటుంబాలను కూడా జాబితాలో చేర్చే విధంగా చూడాలని, పునరావసకాలనీల పనులను వేగవంతం చేసి తమను త్వరితగతిన పునరాస కాలనీకి చేర్చి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యేర్వ సహదేవుడు, సానికొమ్ము పుల్లారెడ్డి, గుర్రం ముత్యాలయ్య, తంగిరాల పెద్ద పాపయ్య, గుడ్డెపోగు కొండయ్య, తంగిరాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు చల్లగా ఉండాలి

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ఆశీస్సులు**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవుని ఆశీస్సులుతో చల్లగా ఉండాలని వెంకటేశ్వర్లు కోరారు. వివరాలలోకి వెళితే మండలంలోని సామంతా పూడికి చెందిన దామ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్‌లో గత 10 రోజులు నుండి ఐసియు చికిత్స పొందుతూన్నాడు. ఆయన ప్రభుత్వం ఇచ్చే వృధాప్య పెన్షన్ పొందుతూన్నాడు. ఎన్నికల సమయంలో పెన్షన్‌ను రూ.4 వేలు చేస్తానని హామీ ఇచ్చాడు. 4 వేలు చేసి జులై 1న పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఆ గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ నాయక్ ఒంగోలు వెళ్లి వెంకటేశ్వర్లుకు 7 వేల రూపాయలు నగదును అందచేశారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు ఘన సన్మానం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డిని డాక్టర్ వికాస్‌ని మంగళవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ నారాయణరెడ్డి రోగులకు వారం అందించే సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలని ప్రచారంలో భాగంగా వారి చిత్రపటంతో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డిని డాక్టర్ వికాస్‌ని చిత్రపటంతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిధాన్ చంద్రరాయి జయంతి జులై ఒకటవ తేదీ కావడంతో ఆయన పేరు మీద మంగళవారం వైద్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి డాక్టర్ వికాస్ మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షగుండం శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఆవుల కోటేశ్వర్ రెడ్డి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిడిఓ రావూరి జనార్దన్ అధికారులను కోరారు. మండల ఇంచార్జ్ యంపిడిఓ జనార్దన్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థాయి అధికారుల ఉత్తర్వులు మేరకు బాధ్యత చేపట్టారు. కొనకనమెట్ల మండలం ఈవో ఆర్‌డిగా పని చేస్తూ ముండ్లమూరు మండలానికి ఇన్చార్జి ఎంపిడిఓగా వచ్చారు. యంపిడిఓగా పనిచేస్తున్న శంకర్ రావు ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశమై అందరం సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవోని పలువురు సిబ్బంది కలసి అభినందనలు తెలిపారు.



## మొక్కలు పెంపకంతోనే పర్యావరణం పదిలం

దర్శి, మేజర్‌న్యూస్: మొక్కలు పెంపకంతో పర్యావరణాన్ని కాపాడువచ్చునని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మకు ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేందుకు కృషి చేయాలన ఉన్నం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పనిదపు చిన్న వెంకటరామయ్య అధ్యక్షతన గ్రామ ఉపసర్పంచ్ వజ్జా నాగమణి విద్యా కమిటీ మెంబర్ ఏనుగంటి కోటేశ్వరరావు పర్యవేక్షణలో రాజంపల్లి గ్రామం నందు హైస్కూల్లో మొక్కలు నాటరు భారతీయ జనతా పార్టీ పూర్వ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఈనెల ఒకటో తేదీ నుండి ఆరవ తేదీ వరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని భారతీయ జనతా పార్టీ కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి రూరల్ మండల అధ్యక్షులు కాకర్ల నాగ సాయి, జైష్ఠాది ఆంజనేయులు, ఫణిదపు కోటేశ్వరరావు, తానికొండ ఓబయ్య, ఏనుగంటి వెంకట్రావు, ఫణిదపు కళా వెంకట్రావు, దగ్గుబాటి రవి, కామని వెంకట్రామయ్య, గొర్ల వెంకటేశ్వర్లు, దార్ల చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు 'పుట్టంరాజు'

### రోటరీ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు, వ్రాత పుస్తకాలు పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రధానోపాధ్యాయునిగా,సాహితీ వేత్తగా అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సమాజానికే ఆదర్శనీయునిగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లాది నాగరాజు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి తనయుడు చక్రధర్ పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యంతో, అద్దంకి మండలం రామయపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో కుర్చీలు,వ్రాత పుస్తకాలు,కలాలు, టిఎల్ఎం మెటీరియల్ ను మంగళవారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లాది నాగరాజు అధ్యక్షత వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా వివిధ స్కూళ్ళకి అవసరమైన కుర్చీలు, పుస్తకాలు ఉదారంగా అందజేస్తున్నారని, వారు సమాజానికి ఆదర్శనీయులని పేర్కొన్నారు.శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ పిల్లలు విద్యతోపాటు మంచి అలవాట్లు నేర్చుకొని తల్లి తండ్రులను,గురువులను పెద్దలను గౌరవించి ఉన్నత స్థితికి రావాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావు,ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు. చిన్ని మురళీకృష్ణ. సందిరెడ్డి శ్రీనివాసరావు,అళహరి హరిప్రసాద్, శ్రీరామచంద్రమూర్తి, శైలజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శ్రీరామచంద్రమూర్తి దంపతులకు రోటరీ, ఉపాధ్యాయులు కలిసి గౌరవంగా శాలువాతో సత్కరించారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ..

### దుర్మరణం పాలైన కొనంకి వాసి, మరొకరికి గాయాలు



అద్దంకి, మేజర్ న్యూస్: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి మార్గ్గంలో వెళుతున్న ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో మార్టూరు మండలం కొనంకికి చెందిన ఏసుబాబు(50) దుర్మరణం పాలయ్యాడు. అదే గ్రామానికి చెందిన తాళ్లూరి అశోక్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం కలవకూరు రహదారిలో చోటు చేసుకుంది. ఎస్ఐ జె నాగరాజు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మార్టూరు మండలం కొనంకి ఎస్సీ కాలనీకి చెందిన ఏసుబాబు, అశోక్ ఇద్దరు ద్విచక్రవాహనంపై అద్దంకి వస్తున్నారు. వీరివెనుక గుంటూరు నుంచి పొదిలి వెళుతున్న లారీ ప్రయాణిస్తుంది. పట్టణ శివారు ప్రాంతానికి రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టింది. ద్విచక్రవాహన చోదకుడు అశోక్ రోడ్డుకు ఎడమవైపు పడిపోగా, వెనుక కూర్చున్న ఏసుబాబు లారీకిందపడ్డాడు తీవ్రంగా గాయపడిన ఆయన సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. స్వల్పంగా గాయపడిన అశోక్ ను108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు సంతానం ఉన్నారు. గాయపడిన అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# గుంటూరు, ఒంగోలు ఆసుపత్రులలోని రోగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేత





తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం సామాజిక పెన్షన్లను పెంచి జులై ఒకటో తేదీననే సంపూర్ణంగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషాన్ని, ఆనందాన్ని వెలిబుచ్చారు. కానీ మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెన్న వెంకట నారాయణరెడ్డి అనారోగ్య రీత్యా గుంటూరు ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్న ఆయనకు సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం ఎం.నాగ స్రవంతి, టిడిపి నాయకుడు కుందూరు పెద్ద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అలాగే మండలంలోని గానుగపెంట గ్రామానికి చెందిన దూదేకుల నూరు ఖాసిం అనారోగ్య రీత్యా ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన వద్దకుకూడా గ్రామ సెక్రెటరీ జి.శివ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం జరిగింది. ఈ విధంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయడానికి దోహదపడిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రతి సామాజిక పింఛన్ దారుడు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.



## బాధ్యతయుతంగా పని చేసే వ్యక్తి కోటేశ్వరరావు

దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టైం స్కేల్ ఉద్యోగిగా పనిచేస్తున్న జూపల్లి కోటేశ్వరరావు బాధ్యతయుగంగా పని చేస్తారని దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి అన్నారు. దర్శి వ్యవసాయ పరిశోధన స్థానంలో టైం స్కేల్ ఎంప్లాయ్‌గా పనిచేస్తున్న జూపల్లి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా జరిగిన సభ జరిగినది. సంధ్యారాణి మాట్లాడుతూ కోటేశ్వరరావు తనపై పెట్టిన బాధ్యతలను విధి విధానాలపట్ల బాధ్యతాయుతంగా పనిచేసే వారని, నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా తమ సలహాలు, సూచనలు ఇచ్చేవారని, అందరితో కలుపుకోలు తనంగా ఉండే వారని సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ వరప్రసాద్ రావు, టైం స్కేల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నిరంజన్ కుమార్‌లు మాట్లాడుతూ కోటేశ్వరరావుటైం స్కేల్ ఉద్యోగుల హక్కుల కొరకు, కార్మికుల సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేపట్టే వారని ఆయన పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన జూపల్లి కోటేశ్వరావును అయన సతీమణి జూపల్లి వెంకటరత్న కుమారిలను ఏఆర్ ఎస్సిబ్బంది, కెవికె సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది, సిడిపిఓ, అంగన్వాడి సిబ్బంది, వైయస్సార్ హార్టికల్చరల్ సిబ్బంది, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఏఆర్ఎస్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైం స్కేల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.మురళి, అన్నమనేని వెంకటరమణ, మహనంది టైం స్కేల్ యూనియన్ నాయకులుచలపతి, రాముడు, దర్శి మండల సిడిపిఓ భారతి ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, పిఓపి నాగ హరీష్, పివి రామ్మోహన్ రావు, ఎల్.వి. రమణయ్య, సంఘ సేవకుడు జీవిరత్నం, అట్లూరి రామారావు, బసవయ్య,సందు వెంకటేశ్వరరావు, రావూస్ చేబ్రోలు సుధాకర్, అన్నవరపు వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్, టిడిపి నాయకులు జూపల్లి వీరారావు, జె.కోటేశ్వరరావు, మోషే తదితరులు పాల్గొన్నారు.



## 7న మాదిగల జన జాతర సభను జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ నెల 7వ తేదీ ఈదుమూడిలో జరిగే మాదిగల జన జాతర సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా ఎంఆర్‌పియస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిక కోరారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల జన జాతర సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం విలేకర్లతో జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి జులై 7 నాటికి 30 వసంతాల పూర్తి అవుతున్న సందర్భంగా మాదిగల జన జాతర సభను ఈదుమూడి కేంద్రంగా నిర్వహిస్తున్నామన్నారు. కరపత్ర ఆవిష్కరణలో ఎంఆర్‌పియస్ నాయకులు బక్క రాజు మాదిగ, పాటిబండ్ల చిన్న మాదిగ,కిషోర్ మాదిగ,సిమోను మాదిగ,కామేశ్వరరావు మాదిగ,సుదాకర్ మాదిగ,బక్క కోటేశ్వరరావు మాదిగ,ఆదిత్య మాదిగ,భాస్కర్ మాదిగ,రవి మాదిగ,కమలాకర్ మాదిగ,రాజేష్ మాదిగ,యలమంద మాదిగ,నగేష్ మాదిగ,అంకయ్య మాదిగ,కృష్ణ మాదిగ,మనోహర్ మాదిగ ఉన్నారు

## గాడ్ ప్రే ఫిలిప్స్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహక బహుమతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ బయనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు గాడ్ ప్రే ఫిలిప్స్ ఆఫ్ ఇండియా కంపెనీవారు ఎఫర్డ్ అనే సంస్థ ద్వారా ఈ పాఠశాల నందు గత సంవత్సరం ఏడవ తరగతి చదివిన విద్యార్థి షేక్ అబ్దుల్ వాజిద్‌కు ఉత్తమ విద్యార్థికి ప్రోత్సాహకంగా 5వేల రూపాయల చెక్కును విద్యార్థి తండ్రి షేక్ ఖాసిం సాహెబ్‌కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వి.శేషయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ నాగరాజు, కే.రామాంజ నేయులు, ఉపాధ్యాయినీలు సిహెచ్. రమాదేవి, ఆర్.పార్వతి, వై.శిరీష రెడ్డి, ఎం.గౌరి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీ జవానుకు ఎమ్మెల్యే ముత్తుముల నివాళి

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కాల్వపల్లె గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సైనిక విన్యాసాల్లో భాగంగా తూర్పు లడ్డాఖ్‌లోని ఎల్.ఎ.సి సమీపంలో నదిని దాటుతున్న సమయంలో యుద్ధట్యాంక్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన జె.సి.ఓ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47) మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టిడిపి కార్యకర్త రాజారత్నంకి ఘన నివాళి

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వలపర్ల ఎస్సీ కాలనీకి చెందిన జొన్నలగడ్డ రాజారత్నం (డాన్) తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండెపోటుతో మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. వీరి కుటుంబాన్ని పర్చూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం ద్వారా గోనుగుంట్ల లీలా కృష్ణమూర్తి వచ్చి వారి కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని కూడా లీలా కృష్ణమూర్తి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల లీలా కృష్ణమూర్తి వెంట వలపర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్థిక దేహానికి నివాళులర్పించారు.



## ఆర్మీ జవాన్‌కి మాజీ ఎమ్మెల్యే కుందూరు ఘన నివాళి

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కాలువ పల్లె గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సైనిక విన్యాసాల్లో భాగంగా తూర్పు లద్దాఖ్ లోని ఎల్.ఎ.సి సమీపంలోని నదిని దాటుతున్న యుద్ధట్యాంక్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన జె.సి.ఓ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47) భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించిన గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అమ్మ కోసం ఒక చెట్టు నాటాలి

## - జిల్లా బీజేపీ అధ్యక్షులు పీవీ శివారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరు అసెంబ్లీ గిద్దలూరు పట్టణంలో స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ నందు మొక్కను నాటి ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకుడు తప్పని సరిగా ప్రధాన మంత్రి సూచనను పాటిస్తూ మొక్కను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేశ్వర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల



పుల్లయ్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి బి.రాజశేఖర్, జిల్లా కిసాన్ మోర్చ సభ్యులు చెగిరెడ్డి రామకృష్ణ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ రాచర్ల కాసులు, రాచర్ల మండలం అధ్యక్షులు మీనిగా రాజ గోపాల్ రెడ్డి, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు పాల్గొనడం జరిగింది.

## పశుగ్రాసాల సాగుపై యాజమాన్య పద్ధతులు పాటించాలి

### - పశు వైద్యాధికారి వి.ప్రతాప్ రెడ్డి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: పశువులకు మేతగా ఉపయోగించే పంటలను పశు గ్రసాలుగా చెప్పవచ్చు. వీటిని మనం పొలాల్లో సాగు చేయడమే కాకుండా, అడవి జాతికి చెందిన మొక్కలను కూడా పశుగ్రాసాలుగా వాడుతూ ఉంటాము. పశువులకు మేతగా ఉపయోగించే పంటలలో ధాన్యపు జాతి, గడ్డి జాతి మరియు పప్పు జాతి పంటలు ముఖ్యమైనవి తాళ్లూరు మండల పశువైద్యాధికారి వి.ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. తాళ్లూరు మండలం దారంవారిపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దార్ల కోటేశ్వరరావు ఎస్సీ ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన ఇచ్చి, కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో పశుపోషకులకు పశుగ్రాసం కొరకు గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెటర్నరీ అసిస్టెంట్. సిహెచ్ బ్రహ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో రావినూతల డాక్టరు.హృదయనాథ్ కు డా.బందా జవహర్ వైద్య సేవా పురస్కారం-2024



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాలల్లో లాభాపేక్షతో నిమిత్తం లేకుండా వృత్తికే అంకితమై ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ అమూల్యమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను గౌరవించి ప్రోత్సహించటం కొరకు ఇటువంటి అవార్డులు దోహదపడతాయని పురస్కార కమిటీ అధ్యక్షులు డాక్టరు.బి.జవహర్ పేర్కొన్నారు. స్థానిక జె అండ్ ఎం కన్వెన్షన్ హాలులో జవహర్ నర్సింగ్ హోమ్, లయన్స్‌క్లబ్ ఆఫ్ చీమకుర్తి, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం డా.బందా జవహర్ వైద్య సేవా పురస్కారం-2024 అవార్డును ప్రకాశం జిల్లా రావినూతల గ్రామంలో 50 సంవత్సరాలకు పైగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టరు.హృదయనాథ్ ను జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా సర్టిఫికేట్, మెమెంటో, వెండి షీల్డ్‌తో పాటుగా ఘనంగా సన్మానించారు. అష్టావధాని నాగకుమార్ శర్మ 'అక్షరాంజలి' ని బహుకరించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యంలో తమ వంతు బాధ్యత వహిస్తున్న 25 మంది వైద్యులను ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైస్ గవర్నర్ ఆర్.లక్ష్మీనారాయణ, మాజీ గవర్నర్ పి.విజయకుమార్ రెడ్డి, డిస్ట్రిక్ట్ అడ్వైజర్ చలువాది బదరీనారాయణ, జనహర్ నర్సింగ్ హోమ్ డైరెక్టరు డాక్టరు.బి.రాకేష్, డాక్టరు.బి.శారద, సీనీయర్ వైద్యులు డాక్టరు.సి.హెచ్. వెంకటేశ్వర్లు, డాక్టరు.రాయపాటి ప్రసాదరావు, డాక్టరు. మణిమాల, డాక్టరు. విద్యా శంకర్, డాక్టరు.వేణు గోపాలరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె హేమసుందరం, ఎస్.అంజిరెడ్డి, కోశాదికారి సి.హెచ్.పార్థసారది, ప్రోగ్రామ్ కన్వీనర్ చలువాది రమేష్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్, మండల శాఖ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని గ్రామంలోని తేరుబజార్‌లో రెండవ రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ఎన్‌డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా పింఛన్ల పంపిణీ అందజేశారు. ప్రతి ఒక్కరికి మంచి చేయాలని సంకల్పమే ఎన్డీయే కూటమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు దూదేకుల ఆదాం పట్టణ టిడిపి అధ్యక్షులు డి.సైదులు, బార్ ఇమామ్, నందనవనం హుస్సేన్, ఆర్మీ సిద్దయ్య, తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం

- ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్

- బూదవాడలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

- **8847** మంది పెన్షనుదారులకు రూ.**6** కోట్లుకు పైగా పెన్షన్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణం మరియు రూరల్ ప్రాంతాలల్లో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ పించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ఎమ్మేల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ హాజరైనారు. చీమకుర్తి పట్టణంలోని నెహ్రూనగర్, క్రిష్టియన్‌పాలెం, అంబేద్కర్‌నగర్, మండలంలోని ఎల్లయ్యనగర్, బూదవాడ, చిన్నరావిపాడు గ్రామాలల్లో ఎన్టీఆర్ పెన్షన్లు ఎమ్మేల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు. బూదవాడ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పించన్లు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పించన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత 3 నెలలకు పెంచిన రూ.3 వేలు, జులై నెల పించను రూ.4 వేలతో కలపి వృద్దులు, వితంతువులకు మొత్తం రూ.7 వేలు, దివ్యాంగులకు రూ.15 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. చీమకుర్తి పట్టణంలో 2655 మంది పెన్షనుదారులకు రూ.1.83 కోట్లు, రూరల్ ప్రాంతంలో 6192 మంది పెన్షనుదారులకు రూ.4.24 కోట్లు, మొత్తం షుమారుగా రూ.6 కోట్లు పైగా పెన్షనుదారులకు పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టినట్టు అయ్యిందన్నారు. ఉదయం 9 గంటల సమయంలో సర్వర్లు మొరాయించటంతో పెన్షన్‌దారులు కొంత సేపు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు, ఎంపిడిఓ రాఘవేంద్ర, భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**- ఆర్.ఎల్.పురంలో...**

మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామంలో టిడిపి యువనేత పమిడి రవితే జ చేతుల మీదగా ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా పమిడి రవితేజ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పెంచిన రూ.4 వేలతో పాటు ఏప్రియల్, మే, జూన్ మూడు నెలలకు రూ.వెయ్యి చొప్పున రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు చొప్పున పెన్షనుదారులకు ఇంటి వద్దనే అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



## ఆర్మీ జవాన్ రామకృష్ణ రెడ్డికి బిజెపి అధ్యక్షులు శివారెడ్డి ఘన నివాళి

రాచర్ల, మేజర్‌న్యూస్: రెండు రోజుల క్రితం ఆకస్మిక మరణం చెందిన ఆర్మీ జావాన్ రాచర్ల మండలం కాలువపల్లి గ్రామం చెందిన ముత్తుముళ్ల రామ కృష్ణా రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పుష్ప మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేశ్వర ప్రసాద్, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, రాష్ట్ర కిసాన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిడతల రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్యదర్శి బి.రాజశేఖర్, జిల్లా ఎస్సీ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, జిల్లా కిసాన్ మోర్చ మెంబర్ రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో వాటర్ స్పోర్ట్స్‌లో గుర్తింపు తేవాలి



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థి నాగిడి గాయత్రి జాతీయ స్థాయిలో ప్రతిభ కనపర్చి గుర్తింపు తెచ్చిందని, ఈమె మరింత మెరుగైన నైపుణ్యంతో అద్భుత విజయాలతో అంతర్జాతీయ స్థాయిలో నిలవాలని వాటర్ స్పోర్ట్స్ కోచ్ టి. సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షతన గాయత్రికి అభినందన సభ నిర్వహించారు. సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఇటీవల కర్ణాటకలోని దండేలేలో జరిగిన నేషనల్ వాటర్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం, నేషనల్ టీం చాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం పొందటం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులకు అవసరమైన ఎలాంటి సహాయ సహకారాన్నైనా అందించేందుకు ముందుంటామన్నారు. అనంతరం గాయత్రిని కళాశాల పాలకవర్గం, సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీకి ఎంపికైన కృష్ణ మెమోరియల్ విద్యార్థినీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్ 4వ లైన్ కృష్ణా మెమోరియల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న అభిలాష, 4వ తరగతి చదువుతున్న గీతాంజలి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీకి ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఐ.వసుంధర దేవి తెలిపారు. విజయవాడలో జూన్ 24న నిర్వహించిన అండర్-13, అండర్-10 బాలికల విభాగంలో మా విద్యార్థినీలు నేషనల్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కరస్పాండెంట్ ఐ.వసుంధర దేవి, ప్రిన్సిపాల్ ఐ.లక్ష్మి జాహ్నవి అభినందించారు.

## రెవెన్యూ పంచాయతీ పశువుల బీడులో అక్రమాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచా యతీ రెవెన్యూ పరిధిలో పశువులబీడు భూమిలో అక్రమాలు జరిగా యని పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి, టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్ అధ్వర్యంలో గ్రామస్థులు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు పిర్యాదుచేశారు. పశువులబీడు భూమిలో కొం దరు ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా దొంగపట్టాలు సృష్టించి దళారులుగా తయారై అమ్మకాలు జరిపారని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారుల సహాయంతో ఆక్రమించు కుని చిన్నచిన్న పాకలు వేసుకుని విక్రయాలు జరిపినట్లు పశువుల బీడు భూముల్లో అక్రమాలను తొలగిస్తున్నట్లు అర్హులైన పేదలందరి కి నివాసస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్‌ఇర్విన్, తహశీల్దార్ నాగుల్ మీరా, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

# వ్యవసాయ ఇంజనీరింగ్ కాలేజిలో డే అండ్ హాస్టల్ డే




బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల లో కాలేజీ డే అండ్ హాస్టల్ డే సెలబ్రేషన్స్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి, వైస్ ఛాన్సర్ ఏ ఎన్ జి ఆర్ ఏ యు లామ్ గుంటూరు విచ్చేశారు విద్యార్థులను ఉద్దేశించి విసీ మాట్లాడుతూ ముఖ్య సూచనలు సలహాలు భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు.ఈ కార్యక్రమమునకు అతిథులుగా డాక్టర్ బి సాంబశివరావు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫాయిర్స్, డాక్టర్ ఏవి రమణ పోస్ట్ గ్రాడ్యుయేటర్ స్టడీస్, ఏ ఎన్ జి ఆర్ ఏ యు ఇంజనీర్ ఎం శివప్రసాద్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏపీ సీడ్స్, విజయవాడ ఇంజనీర్ కే రాధాకృష్ణారెడ్డి ఆపరేషన్ లీడర్ ఇండియా కురిటివో అగ్రి సైన్స్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్, డాక్టర్ ఏమని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ కే కృపావతి, డాక్టర్ ఆర్ వీరరాఘవయ్య, డాక్టర్ డి భాస్కరరావు, డాక్టర్ బి వి ఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. మరి ముఖ్యంగా



విద్యార్థులు రాబోవు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ వ్యవసాయ పరికరములు పనిముట్ల పైన మంచి సాంస్కృతిక నాటకాలు వేసి అలరించారు.

# ఆక్రమణ భూమిని పరిశీలించిన తహశీల్దార్ కిషోర్ రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామనివాసి గూడూరి కొండయ్య తన పిత్రార్జిత భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 29 ఆగస్టు 2023న ఫిర్యాదు చేయగా లోకాయుక్త ఆదేశాల మేరకు హనుమంతును పాడు మండలం తాసిల్దార్ కిషోర్ రెడ్డి నేడు దాసర్ల పల్లెకు వచ్చి ఫిర్యాదుదారుని భూమి సర్వే నెంబర్ 99 బై రెండులో బై రెండు మూడెకరాల 42 సెంట్లు భూమిని పరిశీలించడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 10 ఎకరాల 25 సెంట్లు ఈ సర్వే నెంబర్లు ఉండగా గూడూరు కొండయ్యకు పిత్రాజితంగా మూడెకరాల 42 వారసత్వ హక్కుగా వచ్చింది అయితే మొత్తం భూమిని స్థానిక దళారులు విజయవాడకు చెందినటువంటి వ్యక్తులకు అక్రమ విక్రయాలు చేయటం జరిగింది. దీనిపై అనేక తప్పదుగా కలెక్టర్‌ను ఆర్డిఓను ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఇతర అధికారులను కలిసి ఫిర్యాదులు చేయగా ఏమాత్రం స్పందించకపోవడంతో లోకాయుక్తను ఆశ్రయించడం జరిగిందన్నారు. లోకాయుక్త ఆదేశాల మేరకు ఈరోజు భూమిని పరిశీలించిన తాసిల్దార్ శుక్రవారం ఇరువర్గాలను తమ వద్ద ఉన్నటువంటి హక్కు పత్రాలతోటి తాసిల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ విఆర్ఓ పురుషోత్తం, ఫిర్యాదుదారుడు గూడూరు కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందించాలని జేసీకి వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మైదుకూరు నుండి సింగరాయకొండ వరకు నిర్మిస్తున్న 167బి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు నిర్మాణాలు రహదారి విస్తరణలో కోల్పోతున్నందున తమకు న్యాయంచేసి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలని పలువురు బాధితులు కోవిలంపాడు పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో జిల్లాజాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఆర్డీఓ జాన్‌ఇర్విన్ దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం కోవిలంపాడు బస్టాండు వద్ద సంయుక్త కలెక్టర్ ను కలిసి ఎన్నోసంవత్సరాలుగా నిర్మాణాలు ఏర్పరచుకొని నివాసముంటున్న పలు కుటుంబాలు నష్టపోతున్నట్లు అదేవిధంగా గ్రామానికి గ్రామదేవత అంకాలమ్మ దేవస్థానం రహదారి నిర్మాణంలో పోతున్నట్లు పక్కన దేవస్థానం నిర్మించే విధంగా గుత్తేదారుల ద్వారా న్యాయంచేయాలని నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని కోరారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్తగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, రాజధాని అమరావతి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా, రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వెంకన్నను దర్శించుకోవడానికి, అమరావతి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. దాదాపు 30 మంది రైతులు చేపట్టిన పాదయాత్ర,మంగళవారం ఉలవపాడుకు చేరింది. రాజధాని ప్రాంతంలోని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపి రెండు కిలోమీటర్ల దూరం వారితో కలిసి పాదయాత్ర చేశారు. ఉలవపాడు మండల టిడిపి ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘన స్వాగతం పలికారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కొద్దిసేపు రైతులు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం కే.రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద, స్థానికులు రైతులను కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షుడు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పడపాటి సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు దాసరి వెంకటరావు, రాచగర్ల శివ కుమార్, షేక్ ఖాదర్ బాషా, అమ్మనబ్రోలు శ్రీను, చెరుకూరి వంశీకృష్ణ, మద్దెల రామారావు, బొడ్డు బాలకృష్ణ, వెంకటరమణ, వెర్రి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరు చోరీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన రైతులు విద్యుత్ తీగల చోరి గురయ్యాయి. గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాసరావు నాగమల్లి, చొక్కా శేషయ్య మరో ఇద్దరు రైతులకు చెందిన విద్యుత్ మోటార్ వైర్లు మంగళవారం తెల్లవారుజామున దుండగులు అపహరించుకు వెళ్లారు. సుమారు 15 వేలు రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రైతులు తెలిపారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీపై వడ్లు, కందులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రైతులకు రాయితీపై వడ్లు, కందులు అందుబాటులో ఉన్నాయని, రైతు సేవా కేంద్రాల్లో నగదు చెల్లించి, సర్టిఫైడ్ విత్తనాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు తెలిపారు. నాగంబొట్లపాలెం రైతుసేవా కేంద్రాన్ని సందర్శించి, క్వింటాళ్ళు కందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వి.ఎ.ఎలను సంప్రదించి విత్తనాలు పొందవచ్చని, నగదు చెల్లించిన 3 రోజుల్లో విత్తనం సరఫరా చేయబడుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎఏ డి.శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం





పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయితీలోని నవాబ్ మిట్టలో మంగళవారం స్వర్గస్తులైన షేక్ అర్షియా భాతిక కాయన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, చిన్ననాటి స్నేహతుల బృందం సమర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రఘడ సానుభూతిని తెలిపి అంత్యక్రియలకు మానవత సంస్థ తరపున 5వేలు, చిన్ననాటి స్నేహతుల టీమ్ తరపున రూ.6వేలు కలిపి మొత్తం రూ.11వేలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ డైరెక్టర్ కాటూరి పెదబాబు, కన్వీనర్ కె.యల్లమంద రెడ్డి, తానికొండ వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరారావు, షేక్ బాజీ కరీముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ రసూల్ మహమ్మద్, షేక్ యాసిన్, షేక్ యస్థన్(రోటి), డాక్టర్ నారాయణ, అశోక్ బండి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసి డిపో కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపోలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ మంగళవారం డిమాండ్ చేసింది. సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం రీజియన్ ఆర్ఎం బి.సుధాకర్ డిపో మేనేజర్‌ని కలిసి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అర్జీ ఇచ్చారు. ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపోలో గ్యారేజీ, బస్సు క్లీనింగ్, కాంప్లెక్స్ స్వీపర్స్ విచారణ కేంద్రంలో ఉద్యోగులు, కార్గోలో పని చేస్తున్న ఉద్యోగులకు ఆరు మాసాల నుంచి సంవత్సరం దాకా వేతనబకాయలు ఉన్నాయి. ఈ వేతన బకాయిలు కాంట్రాక్టర్లు చెల్లించాలి కాంట్రాక్టర్లకు ఏపీ ఎస్ఆర్టీసీ చెల్లిస్తుంది. అయితే ప్రస్తుతం బకాయిలు వల్ల ఉద్యోగులు ఆందోళనతో ఉన్నారు. ఈ విషయమై సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, రీజియన్ అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రకాశం రీజియన్ రీజినల్ మేనేజర్ బి.సుధాకర్‌ని కలిసి మాట్లాడారు. వెంటనే డిపో మేనేజర్ తోటి కలిసి మాట్లాడటం జరిగింది. అధికారులు వెంటనే సమస్యను పరిష్కారం చేస్తావని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, మాధవి, సృజన, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- రెవెన్యూ సిబ్బందిపై జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆగ్రహం**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతుల సమస్యల పరిష్కారంలో రెవెన్యూసిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యా లయంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ,కనిగిరి ఆర్డీఓ పి జాన్‌ఇర్విన్ తో కలిసి బెంగుళూరు కడప విజయవాడ 544జి బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే, మైదుకూరు సింగరాయకొండ 167బి జాతీయ రహదారులకు సంబంధించి అధికారులు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రహదారుల మార్గాల్లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందని రైతుల వివరాలు సేకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రహదారులు వెళ్తున్న గ్రామాల రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని విఆర్వోల నిర్లక్ష్యవైఖరిపై జెసి ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలోని ఏ.కొత్తపల్లి, రేగులచెలక, గుంత చెన్నంపల్లె, ఉప్పలపాడు, డిటిపల్లె, సియస్ పురం, ముసునూరు గ్రామాలకు సంబంధించి అనేకమంది రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందించడంలో రికార్డులు సక్రమంగా నివేదించక పోవడంపై రెవెన్యూసిబ్బంది మీద మండిపడ్డారు. రెవెన్యూ సిబ్బంది ఇట్లానే విధులను నిర్వహిస్తే ఇండ్లకు పోతారని హెచ్చరించారు.జిల్లాలోని అన్నిమండలాల కంటే సియస్ పురం మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు సిబ్బంది రైతులను ప్రజలను పిప్పిచేస్తున్నారని రైతులను అన్నివిధాలా ఇబ్బందులు పెడుతున్నట్లు తనదృష్టికి వచ్చినట్లు రెవెన్యూశాఖకు చెడ్డపేరు వస్తున్నట్లు సిబ్బంది పనితీరు మార్చుకుని రైతుల ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల భూముల్లో నష్టపరిహారంకు సంభదించి రికార్డులు పరిశీలించి వారంరోజుల్లో నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారి జాన్‌ఇర్విన్ కు సూచించారు.

అదేవిధంగా ప్రధానమంత్రి సంకల్పించిన ప్రధానప్రాజెక్టులలో ఒకటైన బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి సంభదించి ప్రతివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తున్నారని అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. అనంతరం జాతీయ రహదారులకు భూములు కోల్పోయి నష్టపరిహారం అందని రైతులవద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కొంతమంది రైతులు తక్కువ నష్టపరిహారం వచ్చినట్లు మరికొంతమంది భూమి ఎక్కువఉన్నా తక్కువ విస్తీర్ణం నమోదు చేసినట్లు ఇంకొంతమంది రైతులు తమకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని జెసి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులందరికీ న్యాయంచేస్తామని హామీఇచ్చారు. ఎక్కడైనా నష్టపరిహారం అందని రైతులభూముల్లో రహదారి పనులు ప్రారంభించవద్దని నష్టపరిహారం అందించిన తరువాత పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కోర్టుకు సంభందించిన విషయాల్లో రెవెన్యూవారికి సరైన సమాచారం ఉంటేనే జోక్యం చేసుకోవాలని లేనిపక్షంలో వాటిజోలికి వెళ్లవద్దని సిబ్బందికి సూచించారు. పలువురు రెవెన్యూ సిబ్బంది పనితీరు బాగాలేకపోవడంతో జెసి అసహనం వ్యక్తంచేశారు.

ఈసందర్భంగా మండలంలో జరిగిన భూముల క్రయవిక్రయాలు ప్రభుత్వ భూముల అక్రమాలు జరిగాయని తనదృష్టికి వచ్చినట్లు ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపడుతున్నట్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈసందర్భంగా సియస్ పురం పంచాయతీ పరిధిలో పశువులబీడు ఆక్రమణలపై గ్రామసర్పంచ్ శ్రీరాంపద్మావతి, బొబ్బూరి రమేష్ అధ్వర్యంలో గ్రామస్థులు, రేగులచెలక రెవెన్యూ పరిధిలో వెబ్ ల్యాండ్ నిలిపివేసినట్లు కేవలం ఆక్రమణకు గురైన భూములకు వెబ్ ల్యాండ్ నిలిపివేసి రైతులకు న్యాయం చేయాలని సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, పెదగోగులపల్లె రెవెన్యూలో పశువులబీడుకు పట్టాలు మంజూరు చేయడంపై రెవెన్యూ రికార్డులు మాయంచేయడంపై గ్రామమాజీసర్పంచ్ పునుగుపాటి రవికుమార్ అధ్వర్యంలో గ్రామస్థులు పిర్యాదుచేశారు. అనంతరం బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే, 167బి జాతీయ రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఆర్డీవో పి.జాన్‌ఇర్విన్, తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, డిటి షలోమీ, అధికారులు పాల్గొన్నారు.

## ఆయాలకు పెండింగ్ జీతాలివ్వాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశాడు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మంగళవారం ఆయాలలో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కరోనా సమయంలో గత ప్రభుత్వం ఆయాలకు 6 నెలల జీతం పెండింగ్‌లో పెట్టిందని గుర్తు చేశారు. జీవో నంబర్ 108 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు జీతాలు ఆప్కాస్‌లో చేర్చి పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించిన విధంగా జీతభత్యాలు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. పదేళ్ళకు పైబడి ఆయాలుగా పనిచేస్తున్నప్పటికీ తగిన గుర్తింపు లేదని, గుర్తింపు కార్డులు, ఏక రూప దుస్తులు లేవని, ఈ ప్రభుత్వం సహృదయంతో ఆయాల సమస్యలను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబురావు, సుజాత, జొన్నదుల భారతి, మేరి కుమారి, ఇందిర, ఝాన్సి, కోటేశ్వరమ్మ, షాహీన్, ఖలీల్ బేగం, ముంతాజ్, సుజన తదితరులు పాల్గొన్నారు.

## ఇది నీటి కుంట కాదు... రామతీర్థం సమీపంలోని రోడ్డు దుస్థితి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి సమీపంలోని రామతీర్థం దగ్గర ఒంగోలు- కర్నూలు రహదారి రోడ్డు దారుణ స్థితికి చేరుకుంది. రోడ్డు పల్లంగా ఉండటం వలన నిత్యం భారీ వాహనాలు తిరగటం వలన రోడ్డు క్రమేణా నాశనమ వుతుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఈ నీటి గుంటల వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు ఒంగోలు మరియు పొదిలి వైపు వెళుతుంటాయి. పశ్చిమ ప్రకాశం వైపు ఇటు నుంచే వెళ్లాల్సి ఉంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్నందువల్ల గుంటలల్లో అధికంగా వర్షంనీరు చేరటంతో, రాత్రుళ్లు అయితే వాహనదారుల పరిస్థితి ఘోరంగా తయారైంది. పశ్చిమ ప్రకాశం వైపు మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మేలు, జిల్లా స్థాయి అదికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ రహదారి గుండానే వెళుతుంటారు. అయినా ఈ రోడ్డు దుస్థితి గురించి పట్టించుకొనే నాధుడే కరువయ్యారు. పూర్తి స్థాయిలో రామతీర్థం నుండి మర్రిచెట్లపాలెం వరకు రోడ్డును ఆధునీకరించాల్సిన అవసరం ఉందని వాహనదారులు అధికారులను వేడుకుంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మారింది. అయినా ఈ రోడ్డు దుస్థితి గురించి ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు, రెండు రోజుల క్రితం ఈ రహదారి నుంచే స్థానిక ఎమ్మేల్యే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఎల్లయ్యనగర్, బూదవాడ గ్రామాలకు వెళ్లటం జరిగిందని, ఎమ్మేల్యే రోడ్డు దుస్థితి గురించి ప్రత్యక్షంగా చూశారని, వెంటనే ఈ రోడ్డు మరుమ్మత్తులపై ఎమ్మేల్యే దృష్టి సారించి ఆర్ అండ్ అధికారులను ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.



## 4న జరిగే ఎస్.ఎఫ్.ఐ.బంద్‌ను జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జూన్ 4వ తేదిన జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ.,చీమకుర్తి మండల కమిటీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగినటుమంటి అవకతవకల వలన నష్టపోయే పరిస్థితి ఉందని, కనుక కేంద్రం చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం చేయాలని నీట్ ఎగ్జామ్ ఏదైతే వివాదం ఉందో వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రిని అలాగే అందులో సహకరించినటువంటి విధ్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ ఈ నెల 4వ తేదిన జరుగుతున్న ఎస్.ఎఫ్.ఐ.,మిగతా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ చీమకుర్తి పట్టణంలోని అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీస్‌లను అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల అధ్యక్షులు డి.వాసుబాబు, ఎన్.బ్రహ్మయ్య, షేక్ నాగుల్ మీరా, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు అందజేసిన చల్లా శ్రీనివాసరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మండలం ఓగూరు గ్రామం ఆది ఆంధ్ర కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగా ప్రతి ఇంటికి వెళ్లి 7000 వేల రూపాయలు పెన్షన్ , డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందితో కలిసి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## బాపట్లలో హేతువాద, మానవ వాద ఉద్యమ మహాసభలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత హేతువాద సంఘం 93 వ వార్షిక మహాసభలు, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం 23వ ద్వైవ వార్షిక మహాసభలు 13,14 జూలై 2024 తేదీలలో స్థానిక ఎన్జీవో హోం లో మీటింగ్ హాలు లో జరగనున్నాయని అధ్యక్షులు కరణం రవీంద్రబాబు ఎన్జీవో హోంలో జరిగిన సమావేశంలో మంగళవారం తెలియటజేశారు. కేరళ, గుజరాత్ కర్ణాటక, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా హేతువాద మానవ వాద అధ్యయన తరగతులు జరుగు తాయని, నిత్య జీవితంలో విశ్వతత్వం, జీవతత్వం, విశ్వ పరిణా మం హేతువాద మానవ వాద అంశాల మీద ఉపన్యా సా లు సమాధానం ఉంటాయి. ఈ మహాసభల్లో కేరళ నుం చి శ్రీని పట్టతానం, డాక్టర్ పి రాఘవన్, బాబు పల్లి కరా, సదానందం, సులేమాన్ తెలంగాణ నుంచి అడియాల శంకర్, కె శ్రీనివాస చారి, డాక్టర్ గుమ్మ వీరన్న, ఆంధ్రప్ర దేశ్ నుంచి కుర్ర హనుమంతరావు, మేడూరి సత్యనా రాయణ,షేక్ బాబు, సింహాద్రి ఎలమందారెడ్డి, రేగేటి వెంకటేశ్వరరావు, పర్వతయ్య చంద్రశేఖర్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా కరపత్రాలు ఆవి ష్కరించారు.

## ఫిజియోథెరపెస్ట్‌ల పోస్టులకు నోటిఫికేషన్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు జిల్లా లో జిల్లా లో నడుపబడుతున్న భవిత కేంద్రాలలో ఖాళీ గా ఉన్న 3 ఫిజియో థెరపెస్ట్ ల పోస్టులకు అద్దె ప్రాతిపదికన భర్తీ చేయుటకు గాను బిపిటి/ఎంపీటీ అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, బాపట్ల కార్యలయము నందు ఆఫీసు పనివేళలలో తేది: 04.07.2024 నుండి తేది: 08.07.2024 వరకు సంప్రదించి దరఖాస్తులు పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, బాపట్ల కార్యలయుము తేది:11.07.2024 సాయంత్రం 05.00గంటల లోపు సమర్పించవలసిందిగా ఎంపికైన అభ్యర్థులకు 3 మండలములలో సేవలందించవలసి ఉంటుందని ఎం వి సుధాకర్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, బాపట్ల జిల్లా వారు తెలిపినారు.పూర్తి వివరములకు సహిత విద్యా విభాగం కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, బాపట్ల వారి ఫోన్ నెం: 8500856985 ను సంప్రదించవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ శాఖ కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్లపాలెం యుటిఎఫ్ శాఖ సభ్యత క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి కర్లపాలెం యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు బి.వి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ శాఖ కర్లపాలెం ప్రధాన కార్యదర్శి వై.వి. నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలోనూ, సామాజిక స్పృహ కల్పించడంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలను దర్శించి సభ్యత క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ ప్రతినిధులు ఈ. పోలీసు రావు, సిహెచ్ ప్రభాకర్, జే డేవిడ్, ఎం గణపతి రెడ్డి. జి శ్రీనివాసరావు, వి. రాఘవేం ద్ర, బాబుజి రెడ్డి, పి ఉష కిరణ్, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉప్పలపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం రెండవరోజు మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీలో సచివాలయ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పింఛన్ లబ్ధిదారుల ఇండ్ల వద్దకు పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్ల నగదు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీమేరకు పింఛన్ వెయ్యి రూపాయలు పెంచి నాలుగువేల రూపాయలు ఒకటవతేది అందించడం నిదర్శనమని చారిత్రక విజయాన్ని అందించిన రాష్ట్రప్రజలకు ప్రజాసంక్షేమ పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా టిడిపి ఉమ్మడి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు ఈసందర్భంగా పలువురికి పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు ఇసుకపల్లి తిరపతయ్య, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఇండ్ల లక్ష్మయ్య, షేక్ ఖజావలి, చందుబాషా, పలువురు కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం చేయాలి: సీపీఎం




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో ఎస్టీ కుటుంబాలకు చెందిన నివాస గృహాల కూల్చివేతను ఆపించాలంటూ పేదలకు న్యాయంచేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సిపియం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొద్దిమంది దళారులు ఎస్టీ కాలనీ పాములవారి కాలనీల నివాస గృహాలకు సమీపంలో ఆక్రమణలు చేపట్టారని ఆ ఆక్రమణల తొలగింపులలో భాగంగా గృహాలనుకూడా కూల్చివేస్తామని అధికారులు చెబుతున్నారని నివాసం ఉంటున్న కుటుంబాలు రోడ్డున పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. నివాస గృహాలను తొలగించకుండా వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నాగుల్ మీరాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతి రెడ్డి, ఎం.రత్నారెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, నరసింహులు, తిరుపతమ్మ, నాగేశ్వరరావు, పలువురు భాదితులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓకు పలువురు సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించి ఆదివారం పదవీవిరమణ చేసిన జి.కృష్ణయ్యకు పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానగ్రహీత జి.కృష్ణయ్య దంపతులను పూలమాలలు శాలువాలతో సత్కరించి పదవీవిరమణ అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జి.కృష్ణయ్య ఉద్యోగ సమయంలో ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని అదేవిధంగా ఉద్యోగులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిం చి అందరి అభిమానాన్ని పొందారని ఆయన శేషజీవితం ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

# పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.ఎస్ 30 ఏళ్ల వార్షికోత్సవం ప్రతి మాదిగ వాడల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేయాలని మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూలై 7 తేదీ మన్నేటికోటలో జరగబోవు బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ రావినూతల ముత్తు మాదిగ, ఎంఆర్పిఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డి నేటర్ మెత్తళ్ల చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐజాక్ మాదిగ, ఎం.ఎస్.పి మండల అధికార ప్రతినిధి వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మన్నేటికోట అధ్యక్షుడు రావినూతల రాజేష్ మాదిగ, సతీష్ మాదిగ, ఆమోస్ మాదిగ, టోనీ మాదిగ, వంశీ మాదిగ, సురేంద్ర మాదిగ, కృష్ణ బాబు మాదిగ, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పెన్షన్ అందజేసిన ఉప సర్పంచ్ పఠాన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైద్యశాలలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు దగ్గరకు వెళ్లి కర్లపాలెం పంచాయతీ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు.కర్లపాలెం ఎం వి రాజుపాలెం గ్రామానికి చెందిన పఠాన్ కరిమున్నిసా గుంటూరు లలితా హాస్పటల్ లో చికిత్స పొందుతుండడంతో అక్కడకు వెళ్లి పెన్షన్ ను గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ రత్నరాజు లు అందజేశారు.

## రిమ్స్ ఆస్పత్రిలో బ్రహ్మయ్యకు పింఛన్ పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామ పంచాయతీకి చెందిన ఎస్‌కె బ్రహ్మయ్య కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఒక కిడ్నీ ఫెయిల్ అయినందు వలన ఆపరేషన్ చేసి కిడ్నీ తొలగించారన్నారు. ఆయనకి పెన్షన్ ఉన్నందున పంచాయతీ సెక్రెటరీ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ ఇవ్వడం అయినది. ఈ విషయంలో డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆదేశానుసారం పంచాయతీ సెక్రెటరీ ఒంగోలు వెళ్లి పెన్షన్ ఇచ్చినందుకు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియచేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వైసీపీ ఇంచార్జి అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొండేపల్లి రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలు నందు జరిగిన డ్రైవర్ షేక్.మున్వర్ (మున్నా) కుమార్తె, కుమారుని అఖిఖా (పుట్టువెంట్రుకల) మహోత్సవ వేడుకల్లో మార్కాపురం వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు షేక్.ఆఫ్రిన్ మెహతా, షేక్ అబ్దుల్ కలాంలను అన్నా రాంబాబు ఆశీర్వదించి దీవెనలు అందించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు అడ్మిషన్ దరఖాస్తులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఫస్ట్ ఇయర్ డిగ్రీలోనికి ఫస్ట్ ఫేస్ అడ్మిషన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.కళాశాల నందు బీఎస్సీ నందు గణితము, బోటనీ కోర్సులు, బీకాం నందు కంప్యూటర్ అప్లికేషన్స్, బిఏ నందు హిస్టరీ కోర్సులు అందుబాటులో ఉన్నవి. దరఖాస్తులు ఆన్లైన్లో ఉచితంగా చేయబడును. బీసీ విద్యార్థినులు రూ.300, ఎస్సీ / ఎస్టీ విద్యార్థులు రూ.200, ఓసి ఇతర విద్యార్థినులు రూ.400లను ఆన్లైన్లో చెల్లించవలసి ఉన్నది. ఆన్లైన్లో ఫస్ట్ పేజ్ దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేదీ జూలై 10, తదుపరి వెబ్ ఆప్షన్స్ పెట్టుకొనుటకు ఆఖరి తేదీ జూలై 15. తరగతులు జూలై 20 నుండి ప్రారంభమగునని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి రమణారావు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఇతర వివరములకు 9292058594( ప్రిన్సిపాల్ కు ) ఫోన్ చేసి తెలుసుకొనగలరు.